సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
బుధవారం 18, సెప్టెంబర్ 2024 8 పేజీలు




- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ
- సన్న వడ్లకి రూ.500 బోనస్, పంటల బీమా పథకం వంటి రైతు సంక్షేమం కార్యక్రమాల అమలు
- జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ
- మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటాం
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి



# ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది

ఖమ్మం, సూర్య బ్యూరో : విద్యా, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సాగునీటి రంగం, పారిశ్రామిక అభివృద్ధి, అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం వంటి ప్రాధాన్యత రంగాలలో ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు.

2వ పేజీలో...

## జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



2లో

## భద్రాద్రి జిల్లాలో విసాధఛాయలు



కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్)-కన్యాకుమారి జాయ్ యూనివర్సిటీ లో బిటెక్ మొదటి సవంత్సరం చదువుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన ఒక విద్యార్థి మృతి చెందటం మరో విద్యార్థి సిరియస్ ఉండటంతో జిల్లాలో విసాధ ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే పాల్వంచకు చెందిన బత్తినేని జయంత్ సాయి,సుజాతనగర్ కి చెందిన సాయి తరుణ్ ఇద్దరు విద్యార్థులు కన్యాకుమారి లోని జాయ్ యూనివర్సిటీ లో చదువుతున్నారు.

2లో

## మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది 'ఎర్రజెండా'నే

- నిజాంకు వణుకు పుట్టించిన చరిత్ర తెలంగాణ ప్రజలది
- సాయుధ పోరాట చరిత్ర దేశానికి దిక్సూచి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సాయుధపోరాట దినోత్సవం



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల ఎర్రజెండానేనని, కమ్యూనిస్టులతో మమేకమై నాటి మట్టిమనుషులు సాగించిన విరోచిన పోరాట ఫలితమే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ రాష్టమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. 76వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జాతీయ జెండాను ఎగురవేసి సాయుధ పోరాట అమరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులు సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని, దున్నేవాడికే భూమి నినాదం దేశవ్యప్తం చేసిందని కొనియాడారు.

2వ పేజీలో...

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- ఎంతో మంది త్యాగాలతోనే హైదారాబాద్ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్‌లో విలీనమైందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో అయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఎస్పీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

2లో

## ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది

మొదటి పేజీ తరువాయి





ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సాహిత్య ఉద్యమంలో, తెలంగాణ ప్రాంతం రాజుల పాలన నుంచి విముక్తికి చేసిన ఉద్యమంలో ఖమ్మం జిల్లా కీలకపాత్ర పోషించిందని అన్నారు. సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమానికి బీజాలు వేసిన, ఆది శ్రీకృష్ణ దేవరాయ స్ఫూర్తితో వచ్చిన గ్రంథాలయ ఉద్యమం, మూడవ ఆంధ్ర మహాసభలు ఖమ్మం, మధిర ప్రాంతాలలో జరిగాయని, అల్లీ నగర్ ప్రాంతానికి చెందిన మహనీయుడు ఒట్టి కొండ రామా కోటయ్య బాల్యం నుంచి నాటి జాతీయ ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ముదిగొండ, గోకినేపల్లి, వెంకటాయపాలెం, మధిర, తెల్దారుపల్లి, ఎర్రుపాలెం, రావినూతల, గోవిందాపురం మొదలగు ప్రాంతాలు నిత్య పోరాట క్షేత్రాలుగా ఉన్నాయని, బొమ్మ కంటి సత్యనారాయణ, రావెల్ల సత్యం, రావెల్ల వెంకటరామారావు లాంటి ఎందరో మహనీయులు సాయుధ పోరాటంలో భాగం అయ్యారన్నారు. తెలంగాణ ఏర్పాటు చారిత్రక అనివార్యంగా మేధావులు భావించారని, తెలంగాణ సాహిత్య ఉద్యమానికి డాక్టర్ సి.నారాయణరెడ్డి, దాశరధి కృష్ణమాచారి వంటి ఎందరో రచయితలు తెలంగాణ రచయితల సంఘం ఏర్పాటు చేసి పట్టణాలు, గ్రామాలలో పర్యటించిన నాలుగు సంవత్సరాల పాటు ఉద్యమ స్ఫూర్తి రగిలించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జరిగిన వీరోచిత పోరాటాల ఫలితంగా మన ప్రాంతం రాజుల పాలన నుండి ప్రజాస్వామ్య భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనం కావడం జరిగిందని, దీనిని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యారంటీ పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రారంభించిన మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం, మన జిల్లాలో ఇప్పటి వరకు కోటి 79 లక్షలకు పైగా జీరో టికెట్లను మహిళలకు జారీ చేశామని, దీని ద్వారా మహిళలు దాదాపు 84 కోట్ల 32 లక్షల రూపాయలు ఆదా చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం క్రింద జిల్లాలో 3 లక్షల 94 వేల 753 మంది వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడీపై సరఫరా చేసి సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో 11 కోట్ల 19 లక్షల సబ్సిడీ సొమ్ము జమ చేయడం జరిగిందని అన్నారు.గృహజ్యోతి పథకంతో పేదల ఇంటిలో వెలుగు నింపామని, గృహ జ్యోతి ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 57 వేల 995 వినియోగదారులకు ప్రతి నెలా జీరో బిల్లులు జారీ చేస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం 49 కోట్ల 97 లక్షల సబ్సిడీ చెల్లించడం జరిగిందని తెలిపారు. నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యం పొందాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 వేల 876 మంది పేదలు ఆరోగ్యశ్రీని వినియోగించుకుని చికిత్స పొందారని, ఇందుకుగాను ప్రభుత్వం 22 కోట్ల 90 లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ఈ ఆర్థిక సంవత్సరంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేశామని, జిల్లాలోని 1,15,180 మంది రైతుల రుణ ఖాతాలకు సంబంధించి 766 కోట్ల 66 లక్షల పైగా రుణమాఫీ చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసా పథకాన్ని అర్హులైన రైతులకు వర్తింపజేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, భూమి లేని రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఈ సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించిందని, పంటల బీమా పథకాన్ని ఈ సంవత్సరం నుంచి వర్తింపజేసే దిశగా, రైతు చెల్లించాల్సిన ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద జిల్లాలో ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రంలో అన్ని రంగాల వారికి నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, 2030 నాటికి విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ ఉత్పత్తి పెరిగే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలోని రైతులకు పూర్తిస్థాయిలో సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ చేస్తున్నామని, ప్రైవేటులో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు వారి నైపుణ్యాలు పెంపొందించే దిశగా స్కిల్ యూనివర్సిటీ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 63 ఐటీఐ కేంద్రాలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందజేసేందుకు నైపుణ్య కేంద్రాలలో పారిశ్రామికవేత్తలను భాగస్వామ్యం చేశామని, క్యాంపస్ దశలోనే విద్యార్థులకు ఉద్యోగం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా వ్యవస్థను ప్రోత్సహించే దిశగా విద్యా కమిషన్ ను ప్రభుత్వం నియమించిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్లో మార్చుతున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ విద్యార్థుల కోసం సమీకృత మోడల్ స్కూల్స్ నిర్మించబోతున్నామని, ప్రస్తుత సంవత్సరం 120 కోట్లు పైగా ఖర్చు చేసి దాదాపు 50 నుంచి 60 సమీకృత మోడల్ స్కూల్స్ ప్రారంభించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పటిష్టంగా శాంతిభద్రతలు నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ వాడకంపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన కుండపోత వర్షాల కారణంగా ఖమ్మంలో మున్నేరు నదీ 40 అడుగులకు పైగా ఉధృతంగా ప్రవహించి వరదలతో ముంచేత్తిందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలు కాపాడుతూ సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేయడంలో జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేశారని ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. వరదల వల్ల ఇల్లు దెబ్బ తిన్న 15 వేల 96 కుటుంబాలకు 16 వేల 500 రూపాయల చొప్పున పంపిణీ చేశామని, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పరిహారం, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు సందేశాన్ని ఇచ్చిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎన్ .పి.డి. సి.ఎల్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి గ్యాస్ సిలెండర్ లబ్ధిదారులకు అలాట్మెంట్ కాపీలను అందజేశారు. అనంతరం మెప్మా , డ్వాక్రా మహిళలు కూర్చున్న చోటికి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రూరల్ ప్రాంతాల్లో మహిళా సంఘాలు తయారు చేసిన పరికరాలను పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు మార్కెటింగ్ చేయాలని, కొత్త, కొత్త వినూత్న ఆలోచనలతో ఆదాయం పెంపొందించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్‌లో విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. నేటితో 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్,రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు రవి, నరసింహారావు, లాల్ బాబు, ఎస్సైలు, డిపిఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో విసాధఛాయలు

మొదటి పేజీ తరువాయి

మంగళవారం అక్కడ మీలాదున్ నభి పండుగ కావటంతో 30 మంది విద్యార్థులు సముద్రం దగ్గరకు వెళ్లారు.. అలలు ఎక్కువగా రావటంతో జయంత్ సాయి, సాయి తరుణ్ ఇద్దరు నీళ్లలో పూర్తిగా మునిగిపోయారని సమాచారం..ఈ ఘటనలో జయంత్ సాయి మృతి చెందగా, సాయి తరుణ్ పరిస్థితి విషమంగా ఉందని కన్యాకుమారి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.. ఈ ఘటనతో జిల్లాలో రెండు పాల్వంచ, సుజాతనగర్ మండలాల్లో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో ఉన్నారు.

## మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది 'ఎర్రజెండా'నే

మొదటి పేజీ తరువాయి

మహత్తరమైన, త్యాగపూరితమైన సాయుధ పోరాటాన్ని మతపోరాటంగా చిత్రీకరిస్తూ నేటి ఆర్ఎస్ఎస్ వారసులుగా ఉన్న బీజేపీ లబ్ధిపొందే కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ విలీనంకోసం జరిగిన నాటి సాయుధ పోరాటం నుంచి స్వరాష్ట్రంకోసం జరిగిన తొలిదశ, మలిదశ వీరోచిత పోరాటంలో విజయాలు సాధించిన తెలంగాణ గడ్డపై మతోన్మాదుల ఆటలు సాగవన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడంకోసం ఆనాటి యావత్ సమాజం కమ్యూనిస్టు యోధులు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్కం మోహియుద్దీన్, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి వారి నేతృత్వంలో ఉద్యమించిన తీరు ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటం ప్రపంచ ప్రజా ఉద్యమాలకు ఆదర్శమన్నారు. రజాకారుల రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేందుకు వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాధీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసింది కమ్యూనిస్టుల ఉద్యమేనన్నారు. ఆ మహత్తర పోరాటంలో 4500మంది యువ కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారని, వారి ప్రాణత్యాగ ఫలితంగానే పది వేల గ్రామాలను విముక్తి లభించిందని అన్నారు. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేశారని, ఇంత పెద్ద మొత్తంలో భూమిని పంచిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదని, నాడు రైతాంగి పోరాటంలో పంచిన భూముల్లో నేటి పాలకులు మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. నాటి సాయుధపోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కె. రాజ్కుమార్, కె. సారయ్య, జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జునావు, భూక్య శ్రీనివాస్, రత్నకుమారి, ధనలక్ష్మి, ధర్మరాజు, యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, మాతంగి టింగయ్య, లక్ష్మినారాయణ, షాహీన్, విజయలక్ష్మి, దార లక్ష్మి, నేరెళ్ళ రమేష్, మిర్యాల రాము, లింగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ

**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 17:** మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు కలెక్టర్, క్యాంపు కార్యాలయంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, అధికారులు, తదితరులు ఉన్నారు.



## సచివాలయంలో రాజీవ్ విగ్రహ ఏర్పాటు..తెలంగాణ తల్లిని అవమానపరిచినట్లే

### - మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-

రాష్ట్ర రాజధాని సచివాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నెలకొల్పాలని చూడడం తెలంగాణ తల్లిని అవమానపరచడమేనని ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ, టిఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగల రాజేందర్ ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక జగదాంబ సెంటర్లో జాతీయ పతాక ఆవిష్కరణ, తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం టిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న జాతీయ సమైక్యతా దినోత్సవంలో వారు మాట్లాడారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసినట్లు వారు తెలిపారు. సోనియా, రాహుల్ ల మెప్పు కోసమే సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు విమర్శించారు. అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల మర్యాదలతో ఆ విగ్రహాన్ని గాంధీభవన్ కు అప్పగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ, దేవీలాల్ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరిచూరు వెంకటేశ్వరావు, మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బావు సింగ్,11 వార్డు కౌన్సిలర్ , జెకె శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఉపాధ్యక్షులు, కొక్కు సరిత, గంద్రతి చంద్రావతి, 5 వార్డు కౌన్సిలర్ ఎలమందల వీణ వాసు,6 వార్డు





కౌన్సిలర్ తోట లలిత శారద,13 వార్డ్ కౌన్సిలర్ కడకంచి పద్మ, 14 వార్డ్ కౌన్సిలర్ సంద బిందు, 15 వార్డు కౌన్సిలర్ చీమల సుజాత, పట్టణ కమిటీ నాయకులు ఎండి జబ్బర్, అబ్దుల్ నబీ, గిన్నెరపు రాజేష్, సాతాల హరికృష్ణ, రాచపల్లి శీను, ఆదూరి రవి, కాసాని హరిప్రసాద్, నారపాక వసంతరావు, చాంద్ పాషా, సన రాజేష్, మునిగంటి శివ, గడ్డి శీను,సంద ప్రవీణ్,కావేటి రమేష్, కడగంచి వీరస్వామి, పోటోలు కిరణ్, ఎస్ కే సర్దార్, కో ఆప్షన్ నెంబర్ మసూద్ రబ్బు, రామ్ లాల్ పాసి, నెమలి నిఖిల్, బి సత్యనారాయణ, పాలడుగు రాజశేఖర్ పాల్గొన్నారు.

## లాభాల్లో కార్మికులకు వాటా చెల్లించాలి

### -ఈనెల 19న టీబీజీకేఎస్ నిరసన కార్యక్రమం

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-



సింగరేణి కార్మికుల వార్షిక లాభాలలో వాటా ను వెంటనే కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న స్థానిక జీఎం కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్ తెలిపారు. నిరసన అనంతరం జి ఎం కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి ఏమాత్రం జాప్యం చేయకుండా 2023-24 వార్షిక సంవత్సరంలో సాధించిన లాభాలలో కార్మికులకు వాటా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

### -కార్యాలయం ఎదుట జండా ఎగురవేసిన కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-

తెలంగాణా ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళ వారం పాల్వంచ సొసైటీ కార్యాలయం ఎదుట అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు జాతీయ పతాకా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యే యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని అన్నారు. అర్హులైన రైతులకు రూ 2 లక్షల రూ"లు ఒక దఫా రుణమాఫీ చేస్తున్న ఘనత ప్రభు త్వానికే దక్కిందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపా ధ్యక్షులు కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహన్ రావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సిఇఓ జి. లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణి పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-

గణేష్ నిమజ్జనం సందర్భంగా సోమవారం పాల్వంచ పట్టణంలో జరిగిన శోభాయాత్ర లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్ వద్ద పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పట్టణ పురవీధుల్లో జరిగిన శోభాయాత్రలో పాల్గొని ఉత్సవ నిర్వాహకులను కలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా గడిపారు. ఈ మేరకు ఉత్సవాలు నిర్వహించిన యువకులతో మాట్లాడుతూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆనందోత్సవాల మధ్య నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో భద్రతా చర్యలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుగ్గిరాల సుధాకర్, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, సత్యనారాయణ, కోటి నాగేశ్వరరావు, వైఎస్ గిరి, ఎస్ కే లాల్ పాషా, ఆదినారాయణ, నరేంద్ర, కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఇమ్మానియేల్, గుండాల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ నారాయణ, గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, గుండాల ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యక్తులు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలతోనే హైదరాబాద్ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్ లో విలీనమైందని,1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. నేటితో 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు.తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మణీయమని పేర్కొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)



భద్రాచలంలో వినాయక నిమజ్జనం చేసి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో సుజాతనగర్ మండలంలోని లక్ష్మి దేవి పల్లికి చెందిన కొంతమంది గాయపడగా వారిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి, కొందరిని విద్యానగర్ లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు బానోత్ కోటేష్ నాయక్ అందించిన సమాచారం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు ప్రమాదంలో గాయపడ్డ బద్దు, పరశురామ్, మురళి కృష్ణ, అఖిల్, వీరన్న బాధితులను పరామర్శించారు. బాధితులను అన్ని విధాల అండగ ఉంటామని వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ లకు సూచించారు. దైవ కార్యక్రమాల వేళ ఇలా ప్రమాదం జ౦ ^గడం దురదృష్టకరమని నిమజ్జన వేళ భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

## వినాయక చవితి పండుగ మతసామరస్యానికి ప్రతీక

### - సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న





చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చంద్రుగొండ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్నిచంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తున్నాయన్నారు. మండలంలో వినాయక మండపాల నిర్వాహకులు శాంతియుత వాతావరణంలో వినాయక చవితి నవరాత్రులు నిర్వహించి, నిమజ్జనం కూడా భక్తిశ్రద్ధలతో పోలీసు వారి సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండపాలు నిర్వహించిన కమిటీ వారికి గ్రామస్తులకు ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆర్యవైశ్య కమిటీ ఎస్సై ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు (బాబు), ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు పసుమర్తి కిషోర్, ఆర్యవైశ్యులు సంక శంకర్, కొడుమూరి సత్యనారాయణ, కంభంపాటి ప్రభు, మహేష్, దామోదర్, కృపాకర్, సుధాకర్, ఉపేందర్, కిరణ్, సునీల్, రాంపండు, నాగేశ్వరరావు, సుగ్గల బాబు, చిలక, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రుల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే తాటి

### -అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలో జగన్నాధపురం గ్రామంలోని రైస్ మిల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవ రాత్రుల వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.అనంతరం తాటి మాట్లాడుతు గణనాథుడి ఆశీస్సులు నియో జకవర్గ ప్రజల పై ఉండాలని కోరుకున్నారు. అలానే గణనాథుడి నిమజ్జనం సమయంలో జాగ్రత్తగా జరుపుకో వాలన్నారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రంలో అడపా నాగేశ్వరావు, ఏనుగంటి రాము, రమేష్, పామర్తి వెంకటేశ్వరావు , దుర్గ ప్రసాద్, గోపి, సలీం, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యన్నారాయణ



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** వినాయక చవితి సందర్భంగా పాల్వంచలో నవరాత్రులు పూజలు అందుకొని గంగమ్మ తల్లి ఒడికి చేరిన అనంతరం వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరి గాయి. పట్టణంలోని రాహుల్ గాంధీ నగర్లో ఆదర్శ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో కొత్వాల శ్రీనివాసరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్, ఆదర్శ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పొందూరి నరసింహారావు, కర్నాటి వేణు, పొందూరి వెంకట్, రఘుపతి, రాజు, కాపా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 6వ బెటాలియన్లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చాతకొండలోని 6వ బెటాలియన్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని అడిషనల్ కమాండెంట్ ఏ అంజయ్య ఆధ్వ ర్యంలో మంగళవారం ఘన ంగా నిర్వ హించడం జరిగింది. ముందుగా అదనపు కమాండెంట్ జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించి బెటాలియన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ముందుగా తెలం గాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్ల ఆపరేషన్ పోలో సైనిక్ చర్య ద్వారా నిజాం పరిపాలన లో ఉన్న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనం అవ్వడం ద్వారా ఈ రోజు మనం తెలంగాణ పరిపాలన దినోత్సవం ను జరుపుకుంటున్నమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ డ .శ్రీనివాస రావు, ఆర్ఐ జివి రామారావు, ఆర్ఎస్.ఐలు, బెటాలియన్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్




**ఇల్లందు సూర్య (మెజర్ న్యూస్)–** కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. సింగరేణి యాజ మాన్యం పిలుపు మేరకు ఇల్లందు ఏరియాలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా లోని వివిధ గనులు, విభాగాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞను నిర్వహిం చుకోవడం జరిగిందని తెలిపారు.అనంతరం జియం కార్యాలయం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ముఖ్య అతిధి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ప్రధాన ఉద్దేశాన్ని కార్మికులకు తెలియజేశారు. కార్యాలయ ఆవరణలో (స్పేస్ మేనేజ్మెంట్) ఉన్న ఫైల్లు/స్క్రాప్/అగ్లీ స్పేస్ల పెండింగ్ను క్లియర్ చేయడం, పరిసరాలు, పర్యావరణం చుట్టూ స్వచ్ఛతపై దృష్టి పెట్టడం.అదే విధంగా ఈ సంవత్సరం స్పెషల్ క్యాంపెయిన్ 4.0 థీమ్ పిఎం సూర్య ఘర్ యోజన క్రింద పిఎస్యుల కార్యాలయం నివాస భవనాలపై రూఫ్టాప్ సోలార్ ఇన్స్టాలేషన్. ఎకో టూరిజం సైట్, పార్కులు, మైన్ మూసివేత, ఈ స్పెషల్ క్యాంపెయిన్ 4.0 రెండు దశలు ఉన్నాయని ఆయన అన్నారు. అందులో ఒకటి సన్నాహక దశ ఈనెల16 నుండి 30 సెప్టెంబర్ వరకు అమలు లో ఉంటుందని, రెండవది అమలు దశ అక్టోబర్ రెండు నుండి 31 వరకు ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి 27 వరకు నిర్వహించే సన్నాహక దశ లో అవసరమైనవన్ని క్లీనింగ్ చేసి భద్రపర్చడం , స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ లను గుర్తించడం, అక్టోబర్ రెండు నుండి 31 వరకు గుర్తించబడిన ప్రదేశాలను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు, తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్సలను కోల్ మినిస్ట్రీ సైట్ నందు భద్రపరచాలని అన్నారు. అనంతరం జియం కార్యాలయ సిబ్బంది తో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ ను చేశారు. ఇల్లందు ఏరియాలో ఏర్పాటు చేసిన అంతర్గత ఫిర్యాదుల కమిటి సభ్యులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం(ఐడి) గిరిధర్ రావు, డిజియం(పర్సనల్)జివిమోహన్ రావు, డిజియం(సర్వే) బాలాజీ నాయుడు, ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, దిలీప్ కుమార్, మధు బాబు, నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### - ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో ఎగరవేసిన జాతీయ పతాకం
### - గ్రామస్తులతో ప్రజాపాలనపై ప్రమాణం చేయించిన ఎంపీడీవో





**చంద్రుగొండ, సూర్య(మేజర్న్యూస్)–** మండలపరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, విద్యాల యాలలో, అంగన్వాడీపాఠశాలల్లో, అన్ని గ్రామపంచాయతీ కార్యాల యాల్లో మొదటి ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ ఆదేశాల మేరకు అన్ని కార్యాలయాలలో, పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండా ఎగరవేసి ప్రజాపా లన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో బయ్యారం అశోక్, రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రఘు, పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజా, హెూమియోపతి వైద్యులు ప్రవీణ్, పశువైద్యశాలలో ఎల్ ఎస్ఏ కోటేశ్వరరావు, గానుగపాడు సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ప్రజా పాలనను ప్రతి ఒక్కరు సక్రమంగా నిర్వహిస్తామని గ్రామస్తులతో ఎంపీడీవో బయ్యారపు అశోక్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా, ఎంపీఓ ఖాన్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, దారం గోవిందరెడ్డి, గాదె శివప్రసాద్, సీఈఓ లంక నరసింహారావు, గోపాలమిత్రులు శ్రీను, రాము, నరేష్ , శోభ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం విశ్వకర్మ..

### - భద్రాచలం పట్టణంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో విశ్వకర్మ వేదిక భద్రాచలం కమిటీ ఆ ధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ము ందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి అనంతరం, విశ్వకర్మ జెండాను తామరపల్లి చక్ర పాణి చారి చేతుల మీదుగా ఎగురవేశారు. సృ ష్టికి మూలం విశ్వకర్మఅని విశ్వకర్మ వారి ఐదుగురు కుమారులు ఐదు వృత్తులుగా ఉండి సృష్టి నిర్మాణానికి మానవ మనుగడకు కావలసిన టువంటి సంపదను సృష్టించిన భగవంతుడు విశ్వకర్మ అని పేర్కొన్నారు.శ్రీ భగవాన్ విరాట్ విశ్వకర్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహి సాక్షి రామాచారి, ఆకోజుసునీల్ కుమార్, చలపాక మధు, అనసూరి చలపతిరావు,మొబగాపు ఆనంద్ ,వీరండి బ్రహ్మాచారి, తాతోలు దుర్గా చారి,పూసాల శ్రీనివాస్ చారి , దురిశెట్టి రామాచారి ,రావులోజు రాజేశ్వర చారి,పొన్నాడ బ్రహ్మాచారి, గాళ్ళ బ్రహ్మాచారి, ఆకో జు పృథ్వి. బొల్లోజు జగన్మోహనా చారి మొబగాపు నవీన్, ఉన్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన దినోత్సవం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవ కార్యకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం తోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పగిడిపల్లి వెంకటేశ్వర్లు, టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరరావు, పి కృష్ణవేణి, డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు, డాక్టర్ రాకేష్, శ్రీరామ్, జి శేఖర్, బి సరిత, టి సురేందర్ కుమార్, డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, పి లక్ష్మణ్, వై సుజాత, ఎస్ కే ఇమామ్, షేక్ రియాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)–**
మండల పరిధిలోని అంకం పాలెం బాలికల ఆశ్రమ పాఠశాలను అశ్వరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బాలికలు ఘనంగా స్వాగతం పలికారు. హరితహారం కార్యక్ర మంలో భాగంగా పాఠశాల ఆవరణంలో పలు రకాల మొక్కలను పాఠశాల ఉపాధ్యాయినీలతో కలిసి నాటారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలతో కలసి సామూహిక భోజనాలను చేసారు. ఈ క్రమంలోనే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో తరగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జారే చొరవతో విద్యార్థినిలు కొరకు ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించి దాని అభివృద్ధి కోసం అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, వ్యాయామ ఉపాధ్యాయురాలు నాగమణి, రజిని, తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసీలో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహణ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
కేంద్ర ప్రభుత్వం, కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 2 నుంచి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్య క్రమాన్ని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించాలని సింగరేణి యాజ మాన్యం తెలిపింది.




ఇందులో భాగంగా మంగళవారం ఇల్లందు ఏరి యాలోని కోయగూడెం ఉపరితల్ గనిలో స్వచ్ఛత ప్రతిజ్ఞ ను నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి మేనేజర్ సౌరబ్ సుమన్ ముఖ్య అతిధి హాజరై మాట్లాడుతూ స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ప్రధా న ఉద్దేశం కార్యాలయ ఆవరణలో (స్పేస్ మేనేజ్‌మెంట్) ఉన్న ఫైల్‌లు, (స్క్రాప్, అగ్లీ స్పేస్‌ల పెండింగ్‌ను క్లియర్ చేయడం, పరిసరాలు, పర్యా వరణం చుట్టూ స్వచ్ఛతపై దృష్టి పెట్టాలన్నారు.

ఈ కార్యక్రమ ములో సెప్టెంబర్ 17 నుంచి 27 వరకు నిర్వహించే సన్నాహక దశలో అవసరమైన క్లీనింగ్ చేసి భద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, 02 అక్టోబర్ నుంచి 31 అక్టోబర్ తేది వరకు గుర్తిం చబడిన ప్రదేశాలను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ శ్రీకాంత్, యస్.ఇ (మైనింగ్) విశ్వ నాధ రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, యూ నియన్ నాయకులూ కే.వెంకటేశ్వర్లు, అశోక్ ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పరిపాలనలో పేదరిక నిర్మూలనే లక్ష్యం

## –శాసనసభ్యులు కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ ప్రజా పరిపాలనలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని ఆ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా ఓటు ద్వారా గద్దెనెక్కి ప్రజలను మర్చిపోయారని, ఆ ప్రభుత్వాల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయదని, పేద మధ్యతరగతి ప్రజల అవసరాలను కచ్చితంగా తీర్చుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అవసరమైన సమీక్షలు జరుపుతున్నారని త్వరలోనే అవి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అన్ని పథకాలు ప్రజల వద్దకు రానున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గుండెలో పెట్టుకొని చూసుకునే మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పరిపాలన ఉంటుందన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ మియా,ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, సుదిమల్లమాజీ సర్పంచ్ కల్తీ పద్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియెల్,పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ బడుగు సాంబమూర్తి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కమల్ కోరి, చిల్లా శ్రీనివాస్, బోళ్ళ సూర్యం, ఐఎన్టీయూసీ నాయకులు వెంకటనారాయణ,పాయం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈ వి పెరియార్ 146వ జయంతి వేడుకలు...



**భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) –**
పట్టణపరిధిలోని మదర్ తెరిసా కళాశాలలో స్వయ గౌరవ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఆసియా సోక్రటీస్, సామాజిక, సాంఘిక ఉద్యమకారులు, ఆధునిక విప్లవాది,హేతువాది, స్త్రీ వాది ,సామాజిక న్యాయం, సమానత్వం, స్వయ గౌరవ పోరాటవాది ద్రావిడ ఉద్యమ పితామహులు పెరియర్ రామస్వామి 146 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాలరాజా పెరియార్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ప్రముఖ హేతువాది సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్, సాంఘిక సామాజిక ఉద్యమకారులు ఈటె రాజేశ్వరరావు, విశిష్ట అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, పిడియస్‌యూ డివిజన్ సెక్రెటరీ శివకుమార్, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. పెరియార్ కుటుంబీకులు మన తెలుగు ప్రాంతానికి చెందినవారని,పెరియార్ కుటుంబీకులు ఉత్తరాంధ్ర ప్రాంతం విజయనగరం జిల్లా నుండి మైసూర్ సంస్థానానికి వలసవెళ్ళారని,అక్కడి నుండి తమిళనాడులోని ఈరోడ్‌లో స్థిరపడ్డారన్నారు.ా ఎరియార్ తన భావాలను సూటిగా చెప్పేవారని,ా ఎరియార్ తన స్వంత ఆస్తినీ, వ్యక్తిగత సౌఖ్యాలనూ సమాజం కోసం త్యాగం చేసారని తెలిపారు. హిందూ సమాజంలో ఆత్మగౌరవం లేదని, దేవుడు, పూజలు, మూఢనమ్మకాలు తప్పితే ఎక్కడా సమానత్వం లేదని, కులతత్వం,బ్రాహ్మణ పూజారి వ్యవస్థ దోపిడీ ఇవే ఉన్నాయని, మానవత్వం లేదని,.

సాటి మనిషి బాధను పట్టించుకోకుండా అతని కులం గురించి ఆలోచించే మనుషులు ఉన్న హిందూ సమాజంలో దేవుడు లేడని ,బ్రాహ్మణ భావజాలంపై పెరియార్ పోరాటం చేశారని గుర్తు చేశారు. సాంఘిక ఆత్మ గౌరవం సాధించినట్లయితే రాజకీయ ఆత్మ గౌరవం దానితో పాటే వస్తుందని పెరియార్ అన్నారన్నారు. ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాల నిర్మూలన కోసం పాటుపడాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, పెరియర్ ఆలోచన విధానాలతో విద్యార్థులు పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ రాయుడు, కే నిహాల్, ఇసంపల్లి ముత్యం మదర్ తెరిసా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళా పై లౌంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- –ఆదివాసి మహిళా సంఘాలు, నాయకులు డిమాండ్..
- – తాసిల్దార్ కు, పోలీస్ స్టేషన్‌లో మెమోరండం అందజేత
- – ఆదివాసి మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి...
- – ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించిన ఆదివాసీలు.



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)–**
ఆదివాసి మహిళా పై లైంగిక దాడి చేసిన నిందితుడిని ఉరి తీయాలని, దుమ్ముగూడెం మండల ఆదివాసి నాయకుల ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ తో పాటు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు వినతి పత్రం అందజేశారు. ఇటీవల ఆసిఫాబాద్ జైనూర్ మండలంలో ఆదివాసి మహిళా పై జరిగిన లైంగిక దాడిని ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నాగారం ప్రధాన సెంటర్లో ఆదివాసి నాయకులతోపాటు ఆదివాసి మహిళ లు కలసి ఆందోళన నిర్వహించి, మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసి మహిళను లైంగిక దాడి ప్రయత్నం చేసి అత్యాయత్నం చేసిన షేక్ మగ్దుమ్ ని ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల మహిళలపై దాడులు, వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివాసి మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచారాలు జరగకుండ ఆదివాసి మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ముక్తకంఠంలో నినాదాలు చేశారు. వలసవాదులను తరిమి కొట్టాలని వలస వాదుల వాలనే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు దాడులు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులతో స్నేహ సంబంధంగా ఉండే గిరిజనేతర్లు మా ఆదివాసి మహిళలపై జరిగిన ఇలాంటి దాడులపై ఖండించకపోవడం చాలా విషాదకరమని వాపోయారు. అడవి ప్రాంతంలో ఎంతమంది అధికారులు ఉన్నా అడవి ఆడ బిడ్డలకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొమరం దామోదరావు, సోందె మల్లు దొర, కనితి రాముడు, కారం గోపాలరావు, మట్ట నరసింహారావు, అపక కోటి, ఆదివాసి మహిళా నాయకురాలు వాగే రాజేశ్వరి, పోడియం వెంకటరమణ, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, మాజీ సర్పంచులు పూనం కనక దుర్గ, మీడియం జయ, పర్ణశాల పంచాయతీ పిసా మొబైలేజర్ వాగే రామ లక్ష్మి, సురేష్, కన్నా రావు, గంగారాజు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 18 సెప్టెంబర్ 2024

# బుగ్గపాడు గ్రామంలో తీవ్ర విషాదం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి మండలం - బుగ్గపాడు గ్రామంలో తీవ్ర విషాదం... గ్రామంలో పామర్తి కిషోర్ కుమారుడు జితేంద్ర ( 4 వ తరగతి ), మడిపల్లి శ్రీనివాస్ రావు కుమారుడు షశాంక్ ( 3 వ తరగతి ) చిన్నారులు సోమవారం నాడు ఆడుకుంటూ ప్రమాదవాసత్తు సీతారామ ప్రాజెక్ట్ నీటి కాలువ లో జారీపడి మృతి చెందగా వారి పార్దివదేహాలను సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, పట్టణం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు...

## సరళభాషలో ఉన్న వేమన పద్యాలు పిల్లలకు నేర్పండి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేను పాతిక పద్యాలు నేర్చు కున్నా-ఎమ్మెల్యే రాగమయి దయానంద్.ఆషా సంస్థ ప్రచురి ంచిన వేమన శతకం పుస్తకా విష్కరణసరళ భాషలో ఉన్న వేమన పద్యాలు సులభంగా నేర్చు కోవడానికి ఎంతో ఉపయోగపడతాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు.మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆషా సంస్థ ప్రచురించిన వేమన శతక పుస్తకాలను ఎమ్మెల్యే రాగమయి,ఆషా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దయానంద్ దంపతులు కలసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సరళ భాష,విలువలు బాల్యం నుంచే నేర్పడానికి వేమన పద్యాలు ఉపయోగపడతాయనిఅన్నారు.పద్యాలు నేర్చుకోవ డానికి వయసు అడ్డం కాదు.నేను పాతిక వేమన పద్యాలు నేర్చుకున్నాను.ఇంకా నేర్చుకుంటున్నాను అన్నారు.తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేస్తున్న సృజన సాహితీ సమాఖ్య బృందాన్ని వారు ఆభినందించారు.కార్యక్రమంలో సృజన సభ్యులు రామకృష్ణ, మధుసూదన రాజు,ఆషా డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**ముదిగొండ,సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకొని ముదిగొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సునీత ఎల్జిబెత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది,నాయకులు, తదితరులు ఉన్నారు

# మట్టి మనుషుల మహెూన్నత పోరాటం కమ్యూనిస్టులపై కుట్రతోనే ఆపరేషన్ పోలో

### -తెలంగాణ ఊసెత్తే అర్హత బీజేపీకి లేదు త్యాగధనుల వారసత్వాన్ని కొనసాగిస్తాం

### సాయుధపోరాట వార్షికోత్సవసభలో బాగం






**ఖమ్మం 17 సెప్టెంబర్:**

ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించతగిన మట్టి మనుషుల మహెూన్నతపోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సైనిక చర్యవలన నిజాం రాజ్యం తెలంగాణాలో విలీనం కాలేదని, ఆపరేషన్ పోలో కమ్యూనిస్టుల పై కుట్రతోనే జరిగిందని ఆయన ఆరోపించారు. సాయుధపోరాట 76వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను బాగం హేమంతరావు అవిష్కరించగా, పార్టీపతాకాన్ని పోటుప్రసాద్ ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం పైన పతాకాన్ని సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు తాటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక గిరిప్రసాద్భవన్లో పోటు ప్రసాద్ అధ్యక్షతనజరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ నిజాం పాలనలో అరాచకం రాజ్యమేలిందని, ఒక పక్క నిజాం సైన్యాలు, మరోపక్క జమిందారీ, జగీర్దారి గుండాలు దారుణాలకు పాల్పడేవారన్నారు. భూమి, ఆస్తిపై హక్కు నైజాం కు, వారి పాలకులకు మాత్రమే ఉండేదన్నారు. అప్పటికే ఆంధ్రమహాసభ నేతృత్వంలో గ్రామ సంఘాలు ఏర్పాటు చేసి ప్రజల్ని చైతన్య వంతం చేసి ప్రజలకు రక్షణగా నిలుబడుతున్న సమయం దేశంకు స్వాతంత్ర్యం వచ్చినా నిజాం స్వతంత్రుడుగా ప్రకటించుకొని ఆజాద్ హైదరాబాదుగా కొనసాగదానినికి నిర్ణయించుకున్నాడని హేమంతరావు తెలిపారు. ఈ సమయంలో భారత కమ్యూనిస్టుపార్టీ 1947 సెప్టెంబర్ 11వ తేదీన సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో నాలుగున్నరవేల మంది బలి అయ్యారని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరింగదని 3 వేల గ్రామాలు విముక్తి అయ్యాయన్నారు. నిజాం స్వాతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకున్నా నోరు మెదపని ప్రభుత్వం కమ్యూనిస్టుల దాటికి నిలువలేక నిజాం సైన్యం తోక ముడిచిన సమయంలో నిజాం, అప్పటి నెహ్రూ ప్రభుత్వం కలిసి ఒక అవగాహనతో కమ్యూనిస్టు వ్యతిరేక కుట్రకు పాల్పడాయని ఆయన తెలిపారు. నిజాం రాజ్యస్థానే కమ్యూనిస్టుల రాజ్యం ఏర్పడుతుందని భావించి ఆపరేషన్ పోలో నిర్వహించారని హేమంతరావు తెలిపారు. ఆపరేషన్ పోలోలో నిజాం సైన్యానికి చెందిన ఒక్కరు కూడా మరణించలేదని, పటేల్ సైన్యాలు జనరల్ చౌదరి నాయకత్వంలో కమ్యూనిస్టులనే హతమార్చాయన్నారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే నిజాం ఆజాద్ హైదరాబాదు పేరిట ఇప్పటికీ ప్రత్యేక దేశంగా కొనసాగేదని, దేశంలో విలీనం లేదు, ఇప్పటి ప్రత్యేక రాష్ట్రం ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. భూమి సమస్య తెలంగాణ పోరాటం తరువాత ఎజెండమీదకు వచ్చిందని రాజకీయపార్టీల నినాదంగా మారి భూ సంస్కరణలకు అంకురార్పణ జరిగిందన్నారు. వేశ, భాషా, సంస్కృతిలో తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మార్పుతెచిందని, ప్రశ్నించే తత్వాన్ని ఇప్పటికీ సజీవంగా నిలిపిందన్నారు. నిజాం రాజుకు రాజభరణం ఇచ్చి సరహంతకుడు ఖాసీ రజ్వీని పాకిస్తాన్కు ప్రత్యే విమానంలో సాగనంపిన నెహ్రూ ప్రభుత్వం నిజాంకు అనుకూలమా, వ్యతిరేకమా ప్రజలు ఆలోచించుకోవాలని హేమంతరావు తెలిపారు. తెలంగాణ ఊసెత్తే అర్హత బీజేపీకి లేదని స్వాతంత్ర్య పోరాటంలోను తెలంగాణ సాయుధ పోరాటంలోను కనీస పాత్రలేని బీజేపీ చరిత్రను వక్రీకరించి మతం రంగు పులిమి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నదని హేమంతరావు ఆరోపించారు. నెహ్రూ సైన్యాలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా సైనిక చర్యకు పాల్పిడితే నిజాం, హిందు, జమీందారులు, జాగీర్దాలకు వ్యతిరేకంగా ముస్లింలు సహా సామాన్యజనం పోరాడితే ఇందులో మత పోరాటం ఎక్కడుందని హేమంతరావు ప్రశ్నించారు. సాయుధపోరాట వారసత్వం, తెలంగాణ విలీనం రెండు కమ్యూనిస్టులవేనని నాటి త్యాగధనుల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణాలకు ప్రజలపక్షాన పునరంకితమవుతామని హేమంతరావు తెలిపారు. ఈ సభలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముజల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి అతాదేవి, కొండపర్తిగోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శాపమైన పాలకుల నిర్లక్ష్యం ఆయకట్టు పరిధిలో ఎండుతున్న పంటలు కాల్వగండ్లను త్వరగా పూడ్చండి

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఖమ్మం 17 సెప్టెంబర్ :**



పాలకుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని ప్రాజెక్టుట్లు నీటితో కళలాడుతున్నా పంటలు ఎండిపోతున్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తిగోవిందరావు ఆరోపించారు. కాలువలకు గండ్లుపడి 15 రోజులు గడిచినా, నిర్లక్ష్యం కారణంగా మరమ్మతు పనులు పూర్తికాలేదని ఆయన తెలిపారు. రైతు సంఘం జిల్లా సమితి సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండపర్తిగోవిందరావు మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా సాగర్ కాలువకు, పాలేరు పాత కాలువకు గండ్లు పడ్డాయని యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు పూర్తి చేయలేక పోవడం శోచనీయమన్నారు. వారం రోజులుగా విపరీతమైన ఎండలు కాస్తున్నాయని వరిపొలాలతోపాటు మెట్టపంటలు కూడా సాగునీరు అందక ఎండిపోతున్నాయని గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు వరదల కారణంగా నష్టపోయారని మిగిలిన పంటలు ఇప్పుడు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం నాగార్జున సాగర్ తోపాటు పాలేరు పాత కాలువకు నీరు వదిలి పంటలను కాపాడాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని గోవిందరావు హెచ్చరించారు. ప్రాజెక్టుల నిండా నీరు వున్నా పంటలు ఎండటానికి సరైన పర్యవేక్షణ లేకపోవడం సకాలంలో పనులు జరగకపోవడమేనని ఆరోపించారు. రైతు రుణ విషయంలో ప్రభుత్వం జాప్యం ఇబ్బందికరంగా మారిందని 2 లక్షల లోపు రుణాలు 60 శాతం మాఫీ కాలేదని 2 లక్షల పైవడిన రుణాలకు పైబడి ప్రభుత్వం ప్రకటన చేయలేదన్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న రైతులకు సంబంధించి రుణమాఫీని అమలు చేయాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎరువులు, విత్తనాలు ఉచితంగా రైతులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి చిన వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, ఎడ్లపల్లి శంకరయ్య, బొడ్డు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరేసిన మేయర్



**సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 17**

మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాని ఆవిష్కరించిన ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార పాల్గొన్న ముఖ్య నాయకులు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ,సాదు రమేష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు జావేద్ , ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, కార్పొరేటర్లు కమర్తపు మురళి,మలీదు వెంకటేశ్వర్లు,మాజీ కార్పొరేటర్లు నాగండ్ల దీపక్ చౌదరి,మందడపు మనోహర్, గజ్జల వెంకన్న,షేక్ హుస్సేన్ అబ్దుల్ రహమాన్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ , సయ్యద్ ఫరీద్ ఖాద్రి, దొడ్డ ప్రసాద్, బొజడ్ల సత్యనారాయణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పద్మజా రెడ్డి , ప్రతిభ రెడ్డి ,బిక్కసాని స్వరూప లు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జ్ఞాపికను అందజేసిన ఎస్సీ డి.డి.కస్తాల సత్యనారాయణ




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసిన సంద ర్భంగా జరిగిన కార్యక్రమ ంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ డి.బి.సి.డి.డి జీ.జ్యోతి జ్ఞాపికను అందజేశారు.

# కప్పల బందం గ్రామంలో గణేష్ ముగింపు ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమ దృశ్యం

## - అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 17 :**

మండలంలోని కప్పల బంధం, పేరువంచ గ్రామాల్లో మంగళవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై షాకీర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కర్నాటి జయబాబురెడ్డి, తల్లపురెడ్డి హనిమిరెడ్డి, రత్నాల రెడ్డి, జిల్లెల్ల కృష్ణారెడ్డి, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి ,గ్రామ ప్రజలు, భక్తులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారేపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## -నూతన కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో వేడుక...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 17) సింగరేణి గ్రామపంచాయతీ నూతన కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం వేడుక నిర్వహించారు. నూతనంగా కార్యదర్శిగా మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టి ననంతరం ప్రజాపాలన వేడుక నిర్వహించారు. ఎంపీపీ ఎస్ స్కూల్ హెచ్ఎం,ఉపాధ్యాయురాలు,విద్యార్థులు వేడుకలు పాల్గొన్నారు. అనంతరం జెండా ఆవిష్కరణ గ్రామ కార్యదర్శి నవీన్ ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాచిరిక పాలన నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక వ్యవస్థలోకి వచ్చిన రోజు ,నిజాం నిరాంకుశ్వతనికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుదులై తిరగబడ్డ రోజు,నిజం పాలనకు చరమ గీతం పాడిన రోజులవి,రజాకార్ల రక్కసి మూకలను ఆపరేషన్ పోలో అణిచి వేసి తెలంగాణ విమోచనం సాధించిన రోజు సందర్భంగా 1948సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, కారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల, మండల అధ్యక్షుడు చంద్ర ప్రకాష్,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు టోనీ,సురేందర్ మణియర్,మైనార్టీ నాయకులు షేక్ షఫీ, తొగర శ్రీను,బిజెపి నాయకులు నారాయణ,గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..







**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మధిర పట్టణ వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు మంగళవారం అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.రాజరిక పాలన దొరల దాష్టికం అందమై భారతావనిలో విలీనమై ప్రజా పాలన ప్రారంభమైన సందర్భంగా మధిర లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ లో కమిషనర్ రఫీ ఉల్లా, మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సంధ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం లో సీఐ మధు, రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై లక్ష్మీ భార్గవి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రమైన మధిర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల సమక్షంలో జాతీయ జెండాను ఎగరవేసి ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి జేసుదాస్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.విద్యుత్ శాఖ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగాఏడిఈ అనురాధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ తల్లికి పూలమాలవేసి, తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన వారందరూ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారత ప్రభుత్వం లో విలీనమైన రోజున రాష్ట్రంలో ప్రజా పాలన మొదలయిందని అందుకే సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదని అన్నారు.

# విశ్వకర్మ ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఖమ్మం పట్టణము బీసీ కాలనీ లో 58 వ డివిజన్ విశ్వకర్మ ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్డునుచి బీసీ కాలనీ లోని విశ్వకర్మ జండా వరకూ విశ్వకర్మ భక్తి గీతలతోను కోలాట నృత్యాలతో భగవాన్ విశ్వకర్మ శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ కందుకూరి శంకర్ చారి విశ్వకర్మ జండా ఆవిష్కరించారు. సంఘసభ్యుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ పూజా కార్యక్రమం. విశ్వకర్మ మహా హెరీమాన్ని ఘనంగా నిర్వహించారు విశ్వకర్మ పురోహితులు శ్రీ రామగిరి దామోదరచారి పురోహితులుగా వ్యావహారించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మహాన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి. కన్నె కంటి కృష్ణాచారి గౌరవ అధ్యక్షులు, విరండి విశ్వనాథ చారి , కోశాధికారి. మదుపు శ్రీనివాస చారి ఉపాధ్యక్షులు పాలకి వెంకటాచారి సహాయ కార్యదర్శి కన్నెకంటి శంకర్, గౌరవ సలహాదారులు పాలడుగు నాగేశ్వర రావు గౌరవ సలహాదారులు సరికొండ వెంకటేశ్వర్లు మాజీ అధ్యక్షులు కన్నె కంటి రామాచారి మాజీ అధ్యక్షులు కందుకూరి వెంకటేశ్వర్లు మాజీ ప్రధాన కార్యదర్శి. సోమ నాగరాజు కుమార్ వాల బోయిన వెంకటేశ్వర్లు కొప్పుల చంద్రశేఖర్ బోడ వీరన్న స్థానిక 58వ డివిజన్ విశ్వకర్మ కుటుంబాలు బీసీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పసుమర్తి




**కల్లూరు సూర్య న్యూ౹ (సెప్టెంబర్17):** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పట్టణం లో ప్రముఖ విద్యాసంస్థ తెలంగాణా గ్రామర్ స్కూల్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగరవేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామర్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు బైర్ల కాంతారావు, దయాల కిషోర్ దత్, ఉబ్బన కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం

- నియంత పాలనలో తెలంగాణ పదేళ్లు మగ్గిపోయింది
- పొంగులేటి హయంలో పాలేరుకు అగ్రస్థానం
- ప్రజాపాలన దినోత్సవంలో దయాకర్ రెడ్డి

**ఖమ్మం సూర్య బ్యూరో ...**

తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం సెప్టెంబర్ 17 అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో మంగళవారం జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... స్వప్రయోజనాల కోసం నాటి అమరుల త్యాగాలను పలుచన చేసేలా ప్రవర్తించడం సరికాదని ప్రజా ప్రభుత్వం భావించి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నామకరణం చేసిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నియంతపాలనలో తెలంగాణ పదేళ్ళు మగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. నియంతపాలనకు స్వస్తి చెబుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని వారి నమ్మకాన్ని వొమ్ము చేయకుండా ప్రజాపాలన కొనసాగిస్తుందని తెలిపారు. మంత్రి పొంగులేటి హయంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్ భద్రకాళి, గోనె భుజంగ రెడ్డి, కేతినేని వేణు, కూసుమంచి మాజీ ఎంపీపీ బాణోత్ శ్రీను,





తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, జొన్నలగడ్డ రవి, హఫీజ్, ఉపేందర్, రామారావు, తమ్మినేని నవీన్, సురేష్ నాయక్, మియాభాయ్, ఇమామ్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, నర్సింహారావు, ఉమ్మినేని కృష్ణ, రాము, రవి, మొగిలిచర్ల సైదులు, చల్లా కృష్ణా రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీకళా రెడ్డి, స్వరూప, జ్యోతి, ఆటో ప్రసాద్, విప్లవ్ కుమార్, నాగరాజు, కౌశిక్, వంటికొమ్ము శ్రీనివాస రెడ్డి, రాంరెడ్డి, నెల్లూరి భద్రయ్య, మాజీ జెడ్పీటీసీ హనుమంతరావు, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, మామిడి వెంకన్న, వెంపటి రవి, అంబటి సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## సింగరేణి మండల కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 17) మండల కేంద్రంలోని తహ శీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సంపత్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ రమేష్, ఎంఈఓ కార్యాలయంలో సూపర్డెంట్ రమేష్ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేశారు. ప్రజా పాలన దినోత్సవం లో మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆనాడు దేశం ఆంగ్లేయుల పాలనలో కొనసాగిందని నేడు వారి విముక్తి నుంచి ప్రత్యేకంగా ఏర్పడడం జరిగిందని అన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంపత్, ఎంపీడీవో రమేష్, ఎంపీఓ పర్వీన్, స్పెషల్ ఆఫీసర్, తదితర సిబ్బంది శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా ప్రధాని పుట్టినరోజు వేడుకలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 17) మండల కేంద్రం లోని బసాఓడ్ సెం టర్లో బస్టాండ్ బిజె పి మండల కార్య దర్శి మేకల మల్లేష్ మాట్లాడుతూ.. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్ సెంటర్లు మంగళవారం బారి కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రి మూడోసారి కావటం మనకెంతో సంతోషకరమైన అన్నారు.ప్రపంచంలో భారతదేశం ప్రపంచాని స్నేహబంధం తెలియజేసిన నరేంద్ర మోడీ అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తురక నారాయణ,దిలీప్, కల్తీ రాంప్రసాద్ భాస్కర్ భగవాన్ కిషన్ ధనసరి శ్రీను, పొదెం రామ్మూర్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అడిషనల్ కలెక్టర్



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

మండల కేంద్రంలోని న్యూలక్ష్మీపురం కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని విద్యార్థులతో కలిసి అడిషనల్ కలెక్టర్ డి మధు సూధన్ నాయక్ మధ్యాహ్నం భోజనం చేశారు. మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్య మైన భోజనంతో పాటు రోజువారి మెనూ సక్రమంగా అందుతుందా లేదా అని అడిగితెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే విద్యార్థి దశ నుంచే ముందుకు పోవాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ ఎంతో అవసరం అని సూచించారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు జెండా ఆవిష్కరించినా

### - డాక్టర్ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఈరోజు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జెండా ఆవిష్కరించి, సత్తుపల్లి నియోజకవర్గ. ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అనంతరం కాంగ్రెస్ శ్రేణులు తో కలిసి పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్, సత్తుపల్లి, వేంసూరు మండలం అధ్యక్షులు,,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలో, సొసైటీలలో, పంచాయితీలో జాతీయ పతాకాలను ఎగర వేశారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో ఎం వెంకటేష్,మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీవో సురేందర్,తహశీల్దార్ కార్యాలయంలో యు.డిసి.కె. అభిరామ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో ఎం. మాధవి జాతీయ జెండాను ఎగర వేశారు.కార్యక్రమంలోఆర్ ఐ రవికుమార్,నాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు సాధారణం-ప్రతిభ అసాధారణం

### -రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో సత్తా చాటిన నారాయణ ఒలంపియాడ్ విద్యార్థి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరం లోని స్థానిక కవిరాజ్ నగర్ వీధి-13 గల నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దారా మిదిలేష్ ఈనెల 14,15 భువనగిరిలో జరిగిన రెండవ తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ ఓపెన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ -2024 నిర్వహించిన అండర్-14 బాలుర విభాగంలో , మాస్ స్టార్ట్- రింక్ 3 ,1500 మీటర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి, రింక్-2 ,500 మీటర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి, రింక్ -3, 1000 విభాగంలో ద్వితీయ బహుమతి సాధించడం పట్ల నారాయణ విద్యాసంస్థలు డీజీఎం. వెంకట రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అమలోద్భవి మాట్లాడుతూ, ప్రతిభను దాచి ఉంచడం కన్నా దాన్ని బయటకు కనబరిచి తన సత్తా చాటుకున్న మిదిలేష్ ను అభినందించారు. విద్యతోపాటు క్రీడారంగంలో తమ ప్రతిభను కనబరిచే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డీన్స్ మాధవరావు, రాజ్ కుమార్ , ఏవో కిషోర్, పి.ఈ.టి చందు తో పాటు విద్యార్థి తల్లిదండ్రులు వంశీకృష్ణ, శశికళ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల వెల్ఫేర్ కు అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

## –సీఎం రేవంత్ సర్కార్‌కు, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపిన కాక రమేష్

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –**
గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గల్ఫ్‌లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం రాత్రి జీవో జారీ చేసింది. అంతేకాదు.. గల్ఫ్ కార్మికుల వెల్ఫేర్ కోసం అడ్వైజరీ కమిటీ నియమించనుంది. ప్రవాసి ప్రజావాణి పేరుతో ఫిర్యాదులు స్వీకరించనున్నది. బతుకుతెరువు కోసం తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్ళిన తర్వాత అక్కడ పడుతున్న బాధలు, వేర్వేరు కారణాలతో అక్కడ మృతి చెందే ఘటనలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబాలను ఆదుకోడానికి ఈ నిర్ణయం



తీసుకున్నది. అంతే కాకా వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యావకాశాలను కల్పిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవలే ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ఇటీవలే గల్ఫ్ దేశాలలో తిరిగి తెలంగాణ ప్రాంతము నుండి వెళ్లిన గల్ఫ్ కార్మికుల కష్టాలను తెలుసుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను వివరించి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ కి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష అభ్యర్థి కాక రమేష్ .ప్రత్యేకమైన ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మం డల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శకుంతల, అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీను, స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ వెంకటరెడ్డి, ఆర్ఎస్ఐ వాసం గణేష్, ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు డాక్టర్ రేవంత్, ఆటవిశాఖ కార్యాలయంలో ఆటవిశాఖ అధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, విద్యుత్ శాఖ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ నజీర్, పశు వైద్యశాలలో రోళ్ళకంటి రమేష్ బాబు, వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు, వివిధ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాషా దీక్షకు సివిల్ విద్యార్థి సంపూర్ణ మద్దతు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)–**
ఓల్డ్ పెన్షన్స్ స్కీం,అలాగే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్జిటిలకు ఓటు హక్కు కోసం 108 రోజుల పాటు ఫలహారదీక్ష చేస్తున్న జాకారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. మహమూద్ పాషా కు గుండాల మండలం యాపల గడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సంధర్భంగా సివిల్ విద్యార్థి సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం ధీక్ష చేపట్టిన పాషా కు అన్ని రకాలుగా సహాయ , సహకారాలు అందిస్తామని తెలిపారు.

# వైభవోపేతంగా గణనాథుని శోభాయాత్ర..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



గణపతి పప్పా మోరియా జై బోలో గణేష్ మహరాజ్ కీ జై, గణపయ్యా ఇంకా సెల వయ్య అంటూ భక్తి ప్రవక్తులతో అదిదేవుడు గణనాథుడికి మండలంలోని భక్తులు మంగళవారం వీడ్కోలు పలికారు. వినాయక చవితి రోజునుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో తొమ్మిది రోజులుగా విశ్లేష పూజలు అందుకున్న గణనాథున్ని మేళ తాళాలు మహిళల కోలాటం నడుమ, గ్రామంలో శోభయాత్రగా సమీప చెరువుల్లో నిమర్జనం చేశారు. శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ స్కూల్ సందర్శించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –**
మండలకేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ స్కూల్ ని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో పాఠశాలకు సంబంధించిన విధ్యా విధానం, వసతులు తదితర విషయాల మీద సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పాఠాలు భోదించే సమయంలో మొబైల్ వాడటం వలన విద్యార్థులపై ప్రభావం పడుతుందన్న సమాచారం తన దృష్టిలో ఉన్నందున విధినిర్వాహణ లో మొబైల్ కి దూరంగా ఉండాలని ఉపాధ్యాయులకి సూచించారు అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ ట్రాక్ దుస్తులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. హాస్టల్ లోని డార్మెంటరీ తరగతిగదులు భోజనశాల పరిశీలించి నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఈ విధ్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని యాజమాన్యానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## –జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై ప్రవీణ్



**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)–**
మండలపరిధి లోని ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ లో గల జిల్లా టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిసిఎస్ ఎస్ఐ జలకం ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్ నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.

# డాక్టర్ రేవంత్ ఆధ్వర్యంలో వైద్యశిభిరాలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిదిలో గల ఈదుల్ల బో డాయి కుంట గ్రామలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయటం జరిగిందని ప్రాథమిక వైద్య శాల వైద్యులు రేవంత్ తెలిపారు. ఈ క్యాంపులో భాగంగా 58 మందిని పరీక్షించడం జరిగిందని, సాధారణ జ్వరాల బారిన ఫడిన పది మందికి ఆర్.డి.టి టెస్టులు చేయగా మలేరియా లేదని నిర్ధారణ అయిందన్నారు. వారికి మందులు ఇవ్వటం జరిగిందని తెలిపారు. అలాగే డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎం. నరేష్ శ్రీధర్ బాబు హెల్త్ అసిస్టెంట్, ఎం.టి.ఎస్ సత్యం విశ్వనాథం ఆశ వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు సివిల్ విధ్యార్ది సుధాకర్ ఆర్థిక సహాయం

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



భారీ వర్షాలు కారణంగా మండల పరిదిలో గల వివిధ గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకుని గుండాల మండలం యాపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ పలువురికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈమేరకు మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన పూనెం లక్ష్మయ్య కు చెందిన రెండు దుక్కి టెద్దులు జల్లేరు వాగులో పడి మృతి చెంది నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఓదార్చ, వారి కుటుంబానికి,అలాగే గృహాలు ధ్వంసం అయిన పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చందు, వినోద్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా ఆజాద్ యూనివర్శిటీలో ఉచిత సివిల్స్ శిక్షణ

### -మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



కొత్తగూడెంఁ అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్)- హైదరాబాద్ లోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ వారు అందిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025లో జరగనున్న ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు సన్నద్ధమౌతున్న మైనారిటీలు, యస్సీ, యస్టీ అభ్యర్థులు మరియు మహిళలు ఈ అర్హత పరీక్ష రాయవచ్చుని, పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయని, మొదటిది జనరల్ స్టడీస్ పేపర్ ఆబ్జెక్టివ్ తరహాలో, రెండో పేపర్ ఎస్సే టైప్ లో ఉంటుందన్నారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూ లను నిర్వహించి, మెరిట్ గల వారికి ఈ ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పిస్తారన్నారు.అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 20 వరకు వెబ్‌సైట్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. ఇతర వివరాలకు 8520860785 కు సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### -జాతీయ జెండాను ఎగరవేసిన మండల ప్రత్యేక అధికారి రుక్మిణీదేవి



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) - మండల ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవ వేడుకలను జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రుక్మిణి దేవి జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో మండల ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, కార్యాలయ సూపర్నెండెంట్ తాళ్లూరి రవి పాల్గొన్నారు. మండల పరిధిలోని పంచాయితీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గురుకులాలలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, గురుకులాలలో ప్రత్యేక అధికారులు- ప్రిన్సిపాల్, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా పాలన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

## శాశ్వత పత్తి మార్కెట్ ఏర్పాటు చేయాలి -సిపిఎం



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో బానోత్ ఈశ్వర్ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఏర్పాటు చేసారు. సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ గతంలో చేసిన పోరాట ఫలితంగా నాటి ప్రభుత్వం ప్రయివేట్ స్థలంలో తాత్కాలిక ఉప మార్కెట్ ఏర్పాటు చేసిందన్నారు. జూలూరుపాడు పరిసర ప్రాంత మండలాల రైతులు పత్తి ప్రధాన ఆధారిత పంటగా సాగు చేస్తుంటారని,వివిధ ప్రాంతాల నుంచి రైతులు పండించిన పత్తి పంటను జూలూరుపాడుకు తరలించి ఉప మార్కెట్లో అమ్మకాలు జరుపుతారని అన్నారు. జూలూరుపాడు పత్తి మార్కెట్లో అదిలాబాద్, వరంగల్ మార్కెట్ లకు ఏమాత్రం తీసిపోకుండా భారీ ఎత్తున కొనుగోలు జరుగుతాయని తెలిపారు.తరలిస్తుంటారాని, అధిక సంఖ్యలో మార్కెట్ జరుగుతున్నా శాశ్వత మార్కెట్ గా అభివృద్ధి జరగలేదన్నారు.తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేసి ఏళ్ళు గడుస్తున్నా నేటికీ జూలూరుపాడులో శాశ్వత పత్తి మార్కెట్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాగా ఉన్న సందర్భంలో ఏన్కూరు మార్కెట్ కు అనుసంధానంగా ఉప మార్కెట్ గా తాత్కాలిక ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేసారని, జిల్లాలు విభజన జరిగి దశాబ్ద కాలం గడుస్తుతున్నా నేటికీ భద్రాద్రి జిల్లా ఆదాయాన్ని ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల మార్కెట్ అధికారులు జూలూరుపాడు మార్కెట్ ఆదాయాన్ని తరలించుకుపోతున్నారన్నారు. అతికొద్ది రోజుల్లోనే పత్తి కొనుగోళ్ల సీజన్ ప్రారంభమవనుందని, అధికారులు ఇప్పటికీ జూలూరుపాడులో శాశ్వత పత్తి మార్కెట్ ఏర్పాటు చేయకుండా చోద్యం చూస్తున్నారని, గతంలో పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వం, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యమన్నారు. శాశ్వత మార్కెట్ మంజూర అయిందన్న ప్రకటన కాగితాలకే పరిమితమైందని, నేటికీ మార్కెట్ నిర్మాణానికి ఎలాంటి పనులు ప్రారంభించలేదన్నారు. ఇకనైనా అధికారులు, ప్రభుత్వం పత్తి కొనుగోళ్ళ సీజన్ ప్రారంభం సమయానికి ముందే శాశ్వత మార్కెట్ కు నిధులు కేటాయించి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు గడిదేసి కనక రత్నం,లాకావత్ శ్రీను, తాటి పద్మ, బానోతు మధు, వల్లమళ్ల చంద్రరావు, రెడ్డి బోయిన గోవిందు, గార్లపాటి వెంకటి, జల్లిక రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరర్ 17 ముమ్మాటికవిద్రోహ దినమే



గుండాల, సూర్య (మేజర్ న్యూస్ )- సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని ఇది చరిత్రను వక్రీకరించడమే పాలకుల ఎత్తుగడని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామంలో సెప్టెంబర్ 17 విద్రోహ దినం కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు జరిగిందని అన్నారు.ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 3000 గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పంచడం జరిగిందని అన్నారు.ఈ పోరాటంలో 4,000 మంది అమరులైనారని తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం పోరాడాడని అన్నారు.చరిత్రను మరచిన బిజెపి, కాంగ్రెస్ ,టీఆర్ఎస్ అమరవీరుల త్యాగాలను పోరాటాలను పక్కదోవ పట్టిస్తూ, విలీనమని విమోచన అని ఈరోజు తను పోరాడిన పోరాటాలను పాలకులు ఈ రోజు వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సెప్టెంబర్ 17 పోరాటాన్ని విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ గుండాల మండలంలో విద్రోహ దినం పాటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర రావు,మండల కార్యదర్శి ఆరెం నరేష్, డివిజన్ నాయకులుబచ్చల సారన్న , గ్రామ నాయకులు అరెం లక్ష్మీ నర్సు,అరేంసమ్మయ్య, పి వై ఎల్ మండల నాయకులు అరెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

### -అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి జీవనోపాధి కల్పించాలి..

### -సంబంధిత అధికారులు కృషి చేయాలి..., -భద్రాచలం ఐటిడిఏ ఏపీవో డేవిడ్ రాజ్.



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని భద్రాచలం ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజు అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ఆవరణలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు నిర్వహించారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అధికారకంగా పనులపై వెళ్లడంతో ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి డేవిడ్ రాజు జాతీయ జెండాను ఎగురవేశారు.ముందుగా జాతీయ గీతం , తెలంగాణ గీతం ఆలపించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ 1948లో సెప్టెంబర్ 17 న నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 77వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాం కాబట్టి నేటికి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. 1948, సెప్టెంబర్ 17న భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర భారత వనిలో 60 ఏళ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగ అవతరించిన తెలంగాణలో గిరిజన సంక్షేమం కోసం ఐటీడీఏలు నెలకొల్పడం జరిగిందని తెలియజేశారు.ముఖ్యంగా కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజన కుటుంబాలకు, గిరిజన విద్యార్థిని ,విద్యార్థులకు, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని, విద్యా ,వైద్యం, మౌలిక వసతులు, గిరిజన రైతులకు వ్యవసాయ కొరకు కరెంటు, బోరు, మోటారు, గిరిజన యువతి యువకులకు వృత్యంతర శిక్షణలు, సబ్సిడీపై ట్రా కార్ రుణాలు, మత్స్యకారులకు సొసైటీ రుణాలు, పోడు భూములకు పట్టాలు, రైతుబంధు రుణాలు, జీవనోపాధికి సంబంధించిన ఇతర ఆర్థిక ప్రయోజనాలు అర్హులైన గిరిజనులు అందరికీ అందే విధంగా యూనిట్ అధికారులు సిబ్బంది కృషిచేసి మరి మన్ననలు పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటిఆర్ వో ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీఎంవో రమణయ్య, మేనేజర్ ఆదినారాయణ, డి ఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఐటీడీఏ విభాగంలోని పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం వృద్ధి చెందుతుంది

**- మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**
**- మండలంలో విస్తృతంగా పర్యటన. పలు కార్యక్రమాలకు శ్రీకారం**
**- నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు తో కార్యక్రమానికి ప్రారంభోత్సవం**
**- జానంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు పరామర్శ, - ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం**





**పినపాక సూర్య (మేజర్ న్యూస్)-**
మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు మంగళవారం జానంపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన కవాతు, సాంప్రదాయ నృత్యాలు అలరించాయి. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం వృద్ధి చెందుతుందని, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా వారి భవిష్యత్తుకు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పినపాక మండల ఎంఈఓ వీరస్వామిని గారిని సన్మానించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జానంపేట పాఠశాలలో అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం కార్యక్రమాన్ని ప్రారంభించి తన తల్లి టైం రాములమ్మ పేరుతో ఓ మారేడు మొక్కను నాటారు. మొక్కలను నాటడమే కాకుండా జాగ్రత్తగా కాపాడాలని పాఠశాల హెచ్ఎం కు సూచించారు. అక్కడి నుండి జానంపేట పిహెచ్సి ని సందర్శించి, పరిశీలించారు. అక్కడి రోగులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు, ఆరోగ్య సేవలు ఎలా ఉన్నాయి అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు శృతి తో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సిబ్బంది కొరతతో సేవలు తగిలింది తగినంతగా అందించలేక పోతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, వెంటనే జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ లతో ఫోన్ చేసి మాట్లాడి సిబ్బంది నియామకాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. అనంతరం 20 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ క్రమంలో పాండురంగాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొర్సా నరేష్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, స్థానిక ఎంపీటీసీ పోలిశెట్టి హరీష్, గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, రాజేష్ ,కిషోర్ , శ్రీనివాసరెడ్డి, ఈసం భవతి, రాములు, మధు, వివిధ పాఠశాలల పీ డీ లు వ్యాయామ ఉపాధ్యాయులు, కార్యకర్తలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష శిభిరం ఏర్పాటు

**- ప్రారంభించిన అంకత ఉమామహేశ్వరరావు..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-**
లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వైరా వైద్యుల సహాయ సహకారాలతో మండల కేంద్రంలోని విజన్ సెంటర్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 18 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలోనే ఈనెల 20వ తేదీన దమ్మపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నామని క్యాంపు చైర్మన్ లయన్ ధార యుగంధర్ తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వర మాట్లాడుతూ గతంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించామని మానవసేవే మాధవసేవ అనే నినాదంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో త్వరలో కమిటీ ప్రమాణ స్వీకారం అనంతరం ప్రజలకు ఉపయోగపడే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ రాచూరి వేణుగోపాలరావు, ట్రెజరర్ పసుమర్తి ముక్తేశ్వరరావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు, ఆర్యవైశ్య యువ నాయకుడు పైడి సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం, విశ్రాంతి ఉద్యోగి సదాశివరావు, పసుమర్తి వీరేశ్వర రావు, కక్కిరాల వెంకటేశ్వరరావు, జంగాల సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న పంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన మండల స్థాయి గ్రామపంచాయతీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే పర్మినెంట్ చేసి, వేతనాలను పెంచాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలపై సెప్టెంబర్ 19న ఖమ్మంలో రెండు ఐఎఫ్టియుల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాంతీయ సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సరికొండ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, జిల్లా నాయకులు తొగర సామెల్, అన్నాజీ, ఎర్రయ్య, మహేష్, ప్రసాద్, లింగా, తార్య, నాను, చారి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఖుర్షీద్ అహ్మద్, నాగేశ్వరరావు



**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంఘం ఎన్నికలు 2024-2027 మూడు సంవత్సరాలుగాను ఎన్నికల నిర్వహణ జరిగింది. ఎన్నికల ఆఫీసర్లుగా ఎన్ .శేషుబాబు అధ్యక్షులు ప్రిన్సిపాల్ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా సీనియర్ ప్రిన్సిపాల్ సిహెచ్ .కృష్ణవేణి ఆధ్వర్యంలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు గా మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ ఎండి.ఖుర్షీద్ అహ్మద్, జనరల్ సెక్రటరీగా పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ ఎస్ నాగేశ్వరావు లు ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ ఎస్ కే అక్తర్ అలీ ,కోశాధికారిగా దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ కే పవన్ కుమార్ , జాయింట్ సెక్రటరి గా భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ జే .శ్రీనివాసరావు, మహిళ సెక్రటరీ గా ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ పి నీరజ, రాష్ట్ర కౌన్సిలర్ గా పాల్వంచ ప్రభుత్వం జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ పి గోపాలకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భద్రాచలం ఐటీడీఏ పరిపాలన అధికారిగా సున్నం రాంబాబు



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాచలం ఐటిడిఏ పరిపాలన అధికారిగా సున్నం రాంబాబు బాధ్య తలు బాధ్యతలు చేపట్టా రు. ఉట్నూ రు ఐటిడిఏ కార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తూ, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు భద్రాచలం ఐటిడిఏ పరిపాలన అధికారిగా మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఏవోగా బాధ్యతలు తీసుకునే ముందు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏవో గా బాధ్యతలు తీసుకున్న సున్నం రాంబాబును ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ , యూనిట్ అధికారులు సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, గతంలో భద్రాచలం ఐటీడీఏ లో వివిధ హోదాలలో పనిచేయడం జరిగిందని, అనంతరం ఉట్నూరుకు బదిలీపై వెళ్లి నా బాధ్యతలను సక్రమంగా నిర్వహించానని, కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం భద్రాచలం రావడం జరిగిందని, భద్రాచలంలో పనిచేసిన అనుభవం నాకు ఉందని ఆయన తెలిపారు.. బాధ్యతగా గిరిజనుల సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని, అందుకు ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది తనకు సహకరించలని ఆయన కోరారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**- గణపతి ఉత్సవ కమిటీకి 25 కేజీల బియ్యం వితరణ.**
**-పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం**



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్) -**
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో అన్నదాన కార్యక్రమానికి మంగళవారం 25 కేజీల బియ్యాన్ని ఆలయ ఉత్సవ కమిటీకి పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని తెలిపారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలకు చేరాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి చేతిలో తెలంగాణ

## -రాజీవ్ గాంధీకి తెలగాణకి ఏంటి సంబంధం

## -తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన కార్యక్రమంలో మెచ్చా

**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-**
పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి చేతిలో తెలంగాణ ఉందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రదేశంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మెచ్చా మాట్లాడుతూ పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి చేతిలో తెలంగాణ రాష్ట్రం ఉందని ఆయన తీసుకునే ప్రతి నిర్ణయం తెలంగాణ ప్రజలను ఇబ్బంది కలిగించే విధంగానే ఉన్నాయన్నారు. తెలంగాణ తల్లిని అవమానించారని, రాజీవ్ గాంధీకి తెలంగాణకి ఎటువంటి సంబంధం లేకపోయినా ఆయన గతంలో సోనియా గాంధీని బలి దేవత అనడం అలాగే రాహుల్ గాంధీని పప్పు అనే వీడియోలు వైరల్ అవడంతో వాటిని కప్పి పుచ్చుకోవాలనే ఉద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశంలో ఏర్పాటు చేశారని అన్నారు. 2028 లో పక్కా తెలంగాణలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వచ్చిన వెంటనే సకల మర్యాదలతో అక్కడ ఆ విగ్రహాన్ని తొలగిస్తామని వారికి ప్రేమ ఉంటే తమ సొంత స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు.



తెలంగాణ రాష్ట్రాన్ని ప్రేమతో కాంగ్రెస్ ఇవ్వలేదని ఎందరినో బలి తీసుకొని కెసిఆర్ పట్టు పట్టి 14సంవత్సరాలు ఉద్యమం చేపడితే తప్పని పరిస్థితులో రాష్ట్రాన్ని ఇచ్చారని ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదు కానీ ఇలాంటి డైవర్షన్ డ్రామాలు బాగా చేస్తున్నారని ప్రజలే ఎందుకు గెలిపించామా అని బాధ పడే పరిస్థితిల్లో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, వెంకన్న బాబు, టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చిట్లూరి ఫణీంద్ర, కలపాల దుర్గయ్య, చిప్పనపల్లి బజారయ్య, శ్రీరామమూర్తి, తగరం హరి, గంధం ఆనంద్, దిలీప్, మోటూరి మోహన్, రాజా రమేష్, సూరి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండలంలోని పలు ప్రభుత్వ కార్యా లయాల్లో జాతీయ జండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ అధికారి శ్రీరామ్, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగ భవానితో పాటు, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పలువురు, గ్రామపంచాయతీ కార్యాలయం ఆయా పంచాయతీ కార్యదర్శులు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగ భవాని మాట్లాడారు. సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ వారికి ప్రత్యేక దినమని, భారతదేశానికి స్వతంత్రం వచ్చిన సంవత్సరం తర్వాత నిజాం సంస్థానానికి భారతదేశంలో విలినం చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. 2014లో తెలంగాణ విభాగం తర్వాత సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిజాం ప్రభుత్వాన్ని తరిమింది కమ్యూనిస్టులే

## -కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణ విలీనం

## -సీపీఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**




నిజాం ప్రభుత్వాన్ని తరిమింది కమ్యూనిస్టులేనని , కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణ విలీనమని సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ అన్నారు. మంగళవారం రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలలో భాగంగా గుండాల మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కీర్తిశేషులు బచ్చల లక్మినర్సు గారి స్మరకస్థూపనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం మాతృదేశ ,వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాటి నిజాం ప్రభుత్వంపై రైతాంగ సాయు ద పోరాటాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని నిజాం నవాబు తన ఆదీనంలో పెట్టుకుని హైదరాబాద్ ను ప్రత్యేక దేశంగా పాలన సాగించి దొరలు, దేశముట్లు, జమిందార్లు, జాగీర్దార్ లు, రజాకార్లతో పన్నుల రూపంలో ప్రజలను చిత్ర హింసలు చేస్తుంటే బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మగ్దూం మోహినుద్దీన్ అనేక మంది కమ్యూనిస్టు నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి నిజాంకు వ్య తిరేక పోరాటాలు నిర్వహించి 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి కే ఎం యు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ ఎస్కే షాహిద్ ,సనప చందు, రాం మల్లేష్ ,అంజి, రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై మెడికల్ కౌన్సిల్ ఐఎంఏ దాడులను ఆపాలి

## -పిట్టల నాగేశ్వరరావు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**
ఏజెన్సీ ప్రాంతంలో అనేక దశాబ్దాలుగా ఆదివాసి గిరిజన ప్రజలతో మమేకమై వారికి సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై మెడికల్ కౌన్సిల్ ఐఎంఏ దాడులను ఆపాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అఖిలపక్ష పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వైద్య సదుపాయాలు లేని ఆదివాసి గ్రామాల్లో, తండాల్లో ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులపై మెడికల్ కౌన్సిల్ ,ఐఎంఏ దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సంక్షేమ చట్టం అమలు చేసి ప్రభుత్వ పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ముక్తి సత్యం, ప్రజాపంథ (మాస్ లైన్) నాయకులు అజయ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈసం పాపారావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు గడ్డం వీరన్న, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చారి ,జిల్లా నాయకులు కొనతం రాములు, తిరుక్కోళ్లూరి రాము , మహమ్మద్ మహమూద్, మండలోజు సత్యం, కోడూరి భాస్కరాచారి, మండల అధ్యక్ష ,కార్యదర్శులు గొల్లపల్లి రమేష్, సోలం సతీష్, వేల్పుల నరసింహారావు , చెన్న రాంబాబు , నారాయణ , విజయ్, బాలు ,నవీన్, వెంకటేష్ ,వంశి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలను సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ బి చిరంజీవి నేతృత్వం లో మంగళవారం మండలంలోని నందిపాడు లో స్వతంత్ర సమరయోధులు ఊకే రామయ్య స్థూపం వద్ద నిర్వహించారు. కారం సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముందుగా ఊకే రామయ్య కు నివాళులు అర్పించిన అనంతరం పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు మడకం పెద్ద ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకులు కె పుల్లయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తికోసం నాడు కమ్యూనిష్టుల నేతృత్వంలో నాటి రజాకార్ల పై సాయుధ పోరాటంతో 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణ సమాజానికి వారి నుండి విముక్తి కలిగితే నేటి పాలకులు పార్టీకో నినాదంతో ప్రజలతో ప్రమేయం లేని పండుగలు జరుపుకోవడం ఎంతో విచారించదగ్గ విషయం అన్నారు. భారతీయ రాష్ట్ర సమితి ప్రాంతంతో, కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం చరిత్రను పక్కదోవ పట్టించడమే నని అన్నారు. ఈ కార్యక్రమంలో కారం జోగారావు, తుట్టి వీరభద్రం, మడకం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను దర్శించుకున్న నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-**
వినాయక చవితి పురస్కరించుకొని కొత్తగూడెం లో ఏర్పాటు చేసిన వివిధ గణేష్ మడపాలను రాష్ట్రా మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నయీమ్ ఖురేషి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఖురేషి మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఉల్లాసంగా జరుగుతున్న గణపతి నవ రాత్రి ఉత్సవాలు దేశ అవునత్యాన్ని చాటి చెప్పుతున్నాయని, భవిషత్ తరాలకు ఈ ఉత్సవాలు భారతీయ సంస్కృతీ పై గౌరవన్నీ పెంచుతాయని కోరారు. ఈ కారిక్రమంలో వివిధ ఉత్సవాలా కమిటీ సభ్యులు తో పాటు మాలోత్ రాందాస్ నాయక్, మాలోత్ మురళి, జమాల్, లఖ్య, వెంకన్న, ఫయాజ్యుద్దీన్, కళ్యాణ్ పొన్నం, అడ్వకేట్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట వార్షికోత్సవాల నిర్వహణకు కమ్యూనిస్టులే వారసులు

**ఇల్లందు టౌన్, సూర్య, (మేజర్ న్యూస్)-**



తెలంగాణ పోరాట వార్షికోత్సవాల నిర్వహణకు కమ్యూనిస్టులే వారసులు అని అబ్దుల్ నబీ అన్నారు. మంగళవారం స్థానిక సుభాష్ నగర్ లో మాదారపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో సెప్టెంబర్ 17కు కాంగ్రెస్ బిజెపి లు తమస్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నారే తప్ప అసలైన వారసులు కమ్యూనిస్టులేనని నబి అన్నారు. భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి నుంచి ప్రజల్ని విముక్తి చేసింది తెలంగాణ సాయుధ పోరాటం అని, కానీ సాయుధ పోరాటాలు లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని వారు అన్నారు. ఆ లక్ష్యాలను సాధించడం కోసం ప్రతి సిపిఎం కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు. 1941లో ఎర్రజెండా నాయకత్వంలో సాయిధరైతంగా తిరుగుబాటు జరగకపోతే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయ్యేది కాదని వారు తెలిపారు .ఇది ఎర్రజెండా విజయమని అన్నారు .బిజెపి తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి ఘన చరిత్రను వక్రీకరించేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తుందని వారన్నారు. సెప్టెంబర్ 17 చరిత్రలో ఏం జరిగిందో ,దాని ప్రాముఖ్యత ఏమిటో, ఎందుకు ఈ అంశం వివాదాస్పద అంశం అవుతుందో ప్రతి ఒక్కరూ పరిశీలించాలని వారు కోరారు .బూర్జువా, జమీందారు వ్యవస్థ మీద సాగిన రైతాంగ సాయుధ పోరాట ఫలితమే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని వారు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం విమోచన దినోత్సవం పేరుతో, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం పేరుతో ,గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ జాతీయ సమైక్య దినోత్సవం పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నాయన్నారు.ఎంఐఎం అసలు ఈ సంవత్సరం స్పందించడం లేదని అంటే బూర్జువా పార్టీలు తమ రాజకీయ లబ్ధి చేకూర్చడం కోసం సెప్టెంబర్ 17 వినియోగించుకుంటున్నాయని స్పష్టమవుతుందని వారు అన్నారు. నాటి సాయుధ పోరాటాల స్ఫూర్తితో బూర్జువా పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండ గడుతూ ప్రజా పోరాటాలను నిర్మించాలని వారు అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలోకి ముందుకు వెళ్లాలంటే ఆనాటి సమైక్య పోరాటాలు, ఉద్యమాలు అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలిపారు. సుభాష్ నగర్ శాఖ 8వ మహాసభను తాళ్లూరి కృష్ణ , ఆలేటి కిరణ్ కుమార్,మన్యం మోహన్ రావులు ప్రారంభించారు. ఈ మహాసభ నివేదికను శాఖా కార్యదర్శి మాదారపు వెంకటేశ్వర్లు, ప్రవేశపెట్టారు. ప్రజా సమస్యలపై తీర్మా నాలు చేశారు ఈ మహాసభలలో కోరం ముత్యాలు, శీలం వెంకయ్య, పెంటి దర్గయ్య,తక్కెళ్ళపల్లి బాలరాజు,మాణిక్యమ్మ, మునిగంటి లక్ష్మీ, తాళ్లూరి పద్మ,తాంద్ర కాంతమ్మ, పీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునికరణ చేసి బస్సులు ఆగేలా చేయండి

## - కొత్తగూడెం ఆర్టిసి డిఎంను కోరిన స్థల దాతలు
## - త్వరలోనే బస్టాండ్‌కు మరమ్మత్తులు చేయించి బస్సులాగేలా చూస్తాము
## - ప్రయాణికుల సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు డిఎం







**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-**

చంద్రుగొండ బస్టాండును సుందరీకరణ చేసి బస్సులన్నీ ఆగేలా చర్య తీసుకోవాలని కొత్తగూడెం ఆర్టీసీ డిఎం మలగం దేవేందర్ గౌడ్ ను బస్టాండ్ స్థల దాతలు కోరారు. మంగళవారం చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండ్ ను కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థల దాతలు ఆర్టీసీ డిపో మేనేజర్ ను కలిసి తాము కేవలం మండల ప్రజలు, ప్రయాణికుల, ప్రయోజనాల కోసం స్థలం దానం చేయడం జరిగిందన్నారు. కానీ ఆర్టీసీ అధికారులు బస్టాండ్ బాగోగులు మరిచి ఆ స్థలాన్ని కమర్షియల్ గా మార్చి అద్దెలకిచ్చుకుంటున్నారని ఇది ఎక్కడి న్యాయం అంటూ ఆయన్ని ప్రశ్నించారు. కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ప్రయాణికుల కోసం ఇస్తే మీరు వాటిపై లాభాలు ఆశించి బస్టాండ్ ను గాలికి వదిలేస్తారా.? కనీసం బస్టాండులో మహిళా ప్రయాణికులు టాయిలెట్లకి, మరుగుదొడ్లకు, వెళ్లే పరిస్థితి కూడా లేకుండా పోయిందని వాపోయారు. బస్టాండ్ లోకి బస్సులు రాకపోవడంతో జాతీయ రహదారిపైనే వృద్ధులు, మహిళలు, వికలాంగులు, ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తీవ్ర అవస్థలు పడుతున్నారు. వారి బాధను చూడలేకే కోట్ల రూపాయలు విలువ చేసే స్థలాన్ని దానంగా ఇచ్చామని. అలాంటి స్థలాన్ని కమర్షియల్ గా వాడుకోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. మేము బంకు, వాణిజ్య అవసరాల కోసం స్థలం ఇవ్వలేదని అది కేవలం ఆర్టీసీకి మాత్రమే ఉపయోగించాలని కోరారు. అలాగే చంద్రుగొండ మీదుగా వెళ్లే ప్రతి బస్సుకి బోర్డింగ్ పాస్ ఇక్కడి నుంచే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ప్రయాణికుల అవసరాలను గాలికి వదిలేసి ఆర్టీసీ లాభాల కోసం చూసుకుంటుందని దానిని లంబాడి హక్కుల పోరాట సమితి నుంచి గిరిజన సంఘాల నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే ఆర్టీసీ బస్టాండ్ కు మరమ్మతులు చేయించి బస్టాండ్ ను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ మలగం దేవేందర్ మాట్లాడుతూ.. బస్టాండ్ ప్రాంగణంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు వల్ల బస్టాండ్ కు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. చంద్రుగొండ బస్టాండ్ లోకి బస్సులు యధావిధిగా ఆగేలా త్వరలోనే ఆర్టీసీ బస్టాండ్ కు ఆధునీకరణ పనులు చేయించడంతోపాటు బస్టాండ్ ఆవరణలో ఉన్న టాయిలెట్లు, మరుగుదొడ్లు, మరమ్మత్తులు చేస్తామన్నారు. అలాగే ప్రతి బస్సు బస్టాండ్ లోకి వచ్చేలా ఒక గార్డును ఏర్పాటు చేస్తామన్నారు. బస్టాండ్ కు దూరంలో ఉన్న స్థలంలోనే బంకు ఏర్పాటు చేస్తామని దీని ద్వారా ఎలాంటి ఇబ్బందులు రావు అని సూచించారు. ప్రయాణికుల సౌకర్యానికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థల దాతలు, గిరిజన నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలను పరిశీలించిన అంతర్జాతీయ పర్యావరణవేత్త



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-**

మండలంలోని ఆదర్శ పాఠశాలలను మంగళవారం అంతర్జాతీయ పర్యావరణవేత్త డాక్టర్ ఎన్ సాయి భాస్కర్ రెడ్డి, వాష్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నిర్మల, పరిశీలించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదర్శ పాఠశాలల్లో అమలు చేసిన సెండి మెంటేషన్ ఫిల్టర్ల ను పరిశీలించారు. మండల పరిధిలోని తుంగారం, టేకులబంజర, లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. శాస్త్రవేత్త కొంతమంది విద్యార్థులతో సెంటిమెంటేషన్ ఫిల్టర్ యొక్క తాగునీటిని, అలాగే బోరు వాటర్ నీటిని, విద్యార్థులతో తాగించి ఆ రెండిట్లో ఏవి బాగున్నాయో అని సర్వే నిర్వహించారు. ఎక్కువమంది విద్యార్థులు సెడి మెంటేషన్ ఫిల్టర్ లో నీరు బాగున్నాయని తెలియజేశారు. దీంతో కలెక్టర్ ఆలోచనను వారు అభినందించారు. అలాగే విద్యార్థులకు కూడా గతంలో ఇంటి వద్ద నుంచే మంచినీళ్లు తీసుకొచ్చే వాళ్లమని ఇప్పుడు పాఠశాలలో ఫిల్టర్ ఏర్పాటు చేయడంతో ఇక్కడి నీళ్లే తాగుతున్నామని వాళ్ళకి తెలియజేశారు. దీంతో శాస్త్రవేత్త విద్యార్థులు మాటలు విని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కు వివరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్, మండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సొసైటీ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**

మండలపరిధిలోని కొత్తగూడెం సొసైటీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ చైర్మన్ మండే వీర హనుమంతరావుచే జాతీయ జెండా ఎగరవేసి,శుభకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ 1948 రాచరిక పాలన ముగింపు తెలంగాణలో ప్రజాస్వామ పాలన శంఖం ఆరంభమైన సందర్భంగా సెప్టెంబర్ 17 తారీఖున తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా అభివృద్ధి చెందాలని కోరారు. తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, తిట్ల విజయ కుమారి, కర్ణాటక రామచందర్రావు, పోటు వెంకటేశ్వరరావు, సొసైటీ సెక్రటరీ పండ్ల సారయ్య, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ చర్చలు సఫలం

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-**



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మంగళవారం జరి గిన కోల్ ట్రాన్స్పోర్ట్ వారి చర్చలు సఫలమయ్యాయి. సింగరేణి జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ కోల్డ్ ట్రాన్స్పోర్ట్ యజమాన్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, కోయగూడెం ఉపరితల గని నుండి ఇల్లందు సి హెచ్ పి కి బొగ్గు రవాణా విషయమై చర్చించారు. అయితే గత కొంత కాలంగా ట్రాన్స్పోర్ట్ నిలిచిపోయినందున ఎమ్మెల్యే చొరవతో బొగ్గు రవాణా కు సంబంధించిన చర్చల్లో ఇరువర్గాలు సానుకూలంగా స్పందించాయి.

తద్వారా కోయగూడెం ఉపరితల గని నుండి ఇల్లందు సి హెచ్ పి రోజు 4 వేల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరుగుతుందని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, పర్చేజ్ అధికారి దిలీప్ కుమార్, ఎస్టేట్ అధికారి శివ కుమార్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, యజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– ప్రజాపాలన దినోత్సవ వేడుకలను చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళ వారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కోసమే ప్రజాపాలన నిర్వర్తిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా అందాలనే ఉద్దేశంతో ప్రజా పాలన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయం సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నల్లమోతు రమణ, గాదె శివప్రసాద్, ఫజల్ బక్షి, అంతటి రామకృష్ణ, మెకానిక్ చారి కళ్యాణపు శంకర్, వేముల కోటి, అజీజ్, మహిళా మండల అధ్యక్షురాలు బడుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ (పా) శ్రీనివాస రావును తొలగించటం దుర్మార్గం

**-సింగరేణి పై ప్రభుత్వ రాజకీయ జోక్యాన్ని అరి కట్టాలి**

**-సింగరేణికి గత ప్రభుత్వం వేల కోట్ల బకాయిలు**

**-విలేకర్ల సమావేశంలో సీతారామయ్య, రాజ్ కుమార్**




కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – సింగరేణి డైరెక్టర్ (పా) శ్రీనివాస రావు ను తొలగించటం దుర్మార్గమైన చర్య అని సింగరేణి గుర్తింపు సంఘం అధ్యక్ష , కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శేషగిరి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడరు. ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం కుమ్మక్కై అడ్డగోలు నిర్ణయాలు తీసుకోవడమే కాక గుర్తింపు సంఘం పిర్యాదు చేసిందని దుష్ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. సింగరేణి పై గత ప్రభుత్వం అజమాయిషీ తో పాటు రాజకీయ జోక్యం చేసుకొని సింగరేణి నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందని ఆరోపించారు. అలాంటి తప్పుడు చర్యలు చేయడం కారణంగానే సంస్థ గుర్తింపు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అనుబంధ సంఘం టిబిజికేఎస్ నామరూపాల్లేకుండా ఓటమి పాలైందని ఎద్దేవా చేసారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణి పై యెనలేని రాజకీయ జోక్యం చేసుకుంటుందని దానిని అరి కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయ జోక్యంతోనే అక్రమ టెండర్లకు సహకరించక పోవటం వల్లనే డైరెక్టర్ (పా) తొలగింపు జరిగిందని, నిజాయితీ అధికారులకు ఇది బెదిరింపు చర్యలు మాత్రమేనని వ్యాఖ్యానించారు.డైరెక్టర్ (పా) తొలగింపు, రాజకీయ పెత్తనానికి నిరసనగా సింగరేణి వ్యాప్తంగా కార్మికులు నిరసనలు తెలియజేయడం జరుగుతుందన్నారు.సింగరేణికి గత ప్రభుత్వం వేల కోట్ల బకాయిలు ఉన్నదని, సింగరేణి భవిష్యత్తు కోసం ప్రస్తుత ప్రభుత్వం సదరు బకాయిలను చెల్లించి సంస్థకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.సింగరేణిలో రాజకీయ జోక్యం, పైరవీలపై ఎసిబి విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు. అలాగే సింగరేణిని కాపాడుకునేందుకు కార్మికుల, అధికారులు ఉమ్మడిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు దమ్మాలపాటి శేషయ్య, సారయ్య ,వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

**-ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు**

**-అమ్మసేవా సదనంలో అన్నదానం**





అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)– మండల కేంద్రంలో అశ్వారావుపేటలో మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాన మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాచలం రోడ్ లో మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో, రజాకారుల ఆకృత్యాలకు విసిగిపోయిన ప్రజల తిరుగుబాటుకు బాసటగా నిలిచి వారికి విముక్తి కల్పించేందుకు వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో చేపట్టి ఎంతగానో కృషి చేశారని అన్నారు. అనంతరం అమ్మ సేవాసదనం వృద్ధాశ్రమంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించి, పండ్లును పంపిణీ చేశారు. భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన ఘనత హ్యాట్రిక్ ప్రధాని నరేంద్ర మోడీ కే దక్కుతుందని, సాహసోపేత నిర్ణయాలు, విప్లవాత్మక మార్పులతో భారతదేశాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న నరేంద్ర మోడీ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి అరవింద్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళం మణికంఠ, చిట్టి శ్రవణ్ కుమార్, సీమకుర్తి సుబ్బారావు, దుబకుంట్ల నరేష్, బుడిపుటి శ్రీను, అక్షయ్, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# అసలు వ్యక్తి కి బదులు నకిలీ వ్యక్తి పరీక్ష రాసిన కేసులో యువతికి జైలు శిక్ష జరిమానా:



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– అసలుకు బదులు నకిలీ వ్యక్తి 10వ తరగతి పరీక్షలు వ్రాసిన కేసులో యువతికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన నీరు కొండ షాహాజీ బాబు చీఫ్ పరీక్షల విభాగం పదవ తరగతి రాంనగర్ కు చెందిన ఎస్ఆర్ డిజిటల్ స్కూలు సెంటర్ లో ఇన్స్పెక్షన్ చేయు చుండగా బానోతు రమేష్ ఇన్విజిలెటర్ కు అనుమానం రాగా పరిశీలించారు.ఈ క్రమంలో రూమ్ నెంబరు 19 లో రాచాబంటి శేషమణి కి బదులు ఈ. అనూష అనే మైనరు పరీక్ష వ్రాయచుండగా అనుమానం వచ్చి విచారించారు. దొరికిపోయి నిజము ఒప్పుకున్నదని శేషమణి కి సంబంధించిన హాల్ టికెట్, ఆన్సర్ షీట్ లు జతచేసి బానోతు రమేష్ చీఫ్ సూపర్నెంట్ ఆఫ్ పరీక్షల విభాగం చీఫ్ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేసారు. ఆయన విచారించ గా నేరము ఒప్పుకున్నదని వన్ టౌన్ కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ వారికి 2016 మార్చి 31న నీరుకొండ షాహాజీ బాబు ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తునానంతరం కోర్టులో ఛార్జింగ్ దాఖలు చేశారు. ఐదుగురు సాక్షుల విచారణ అనంతరము రాచబంటి శేషమణి పై నేరం రుజువు కాగా ఏపీ పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్, అన్ ఫెయిర్ మీన్స్ యాక్ట్ ప్రకారము మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5వేల జరిమానా, సెక్షన్ 419 ఐపీసీ ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాస్యూషన్ ను విశ్వశాంతి నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ ఘని ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) చుంచుపల్లి కోర్టు పిసి రామకృష్ణ లు సహకరించారు.

# ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులోవ్యక్తికి జరిమానా :




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ వాదనపు జ్యుషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... కొత్తగూడెం కూలిలైన్ కు చెందిన ఎమ్. డి. షామా ను కొత్తగూడెం గాండ్ల రాజం బస్తికి చెందిన మహమ్మద్ అబ్దుల్ మాలిక్ ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేయగా, అతని తల్లిదండ్రులను అడగగా డెలివరీ అయిన తర్వాత మాట్లాడదామని చెప్పడం జరిగింది. తాను డెలివరీ అయిన తర్వాత కుమారుడు కలిగాక వెళ్లి అడగగా తనకు ఏలాంటి సంబంధం లేదు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మీ దిక్కున చోట చెప్పుకోండి అని తెలుపగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ వారికి 2012 ఏప్రిల్ 5న ఫిర్యాదు చేసారు. అప్పటి ఎస్సై జారే బిక్షమయ్య కేసు నమోదు చేసుకోగా, అప్పటి ఎస్సైలు సిహెచ్ మధుసూదన్ రెడ్డి, పి. దేవేందర్ రావు లు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఏడుగురు సాక్షుల విచారణ అనంతరం అబ్దుల్ మాలిక్ పై నేరం రోజువు కాగా రూ 5వేలు జరిమానా లేదా రెండు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను విశ్వశాంతి నిర్వహించారు. ఎమ్. డి. అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) కొత్తగూడెం త్రీ టౌన్ పి. సి.శోభన్ లు సహకరించారు.